నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
07 శుక్రవారం, జూన్ 2024 పేజీలు: 08

## వర్షపు నీటితో పరుగులు తీస్తున్న కుందూ

### రాజోలి ఆనకట్ట నుండి 6,900 క్యూసెక్కుల నీటి ప్రవాహం



రాజుపాళెంమేజర్ న్యూస్: ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కుందూ నదిలో నీటి ప్రవాహం పెరిగింది. గురువారం సాయంత్రం జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి6,900 క్యూసెక్కుల వర్షపు నీరు కుందూనదిలోకి విడుదల అవుతోంది. 9.7 అడుగుల ఎత్తులో ఉన్న రాజోలి ఆనకట్ట పై నీటి ప్రవాహం ఉంది. కడప జిల్లా సరిహద్దు పై భాగంలో ఉన్న జిల్లా కేంద్రమైన నంద్యాల , వెలుగోడు ప్రాంతాలలో బుధవారం రాత్రి కురిసిన వర్షపు నీరు అంతా కుందూనదిలోకి చేరుతోంది ఈ ప్రాంతంలో అక్కడక్కడ కురిసిన చిన్నపాటి వర్షాలు మినహాయిస్తే ఎగువ ప్రాంతాల్లో ఎక్కువగా వర్షపాతం నమోదు అవుతోంది ఆ వర్షపు నీరు.ఈ ఏడాది కుందూనదిలోఎక్కువ ప్రవాహం ఉంది గతంలో ఎండిపోయిన నదిలో జలకళ కనిపిస్తోంది. ఈ ప్రాంతంలోని కుందూనది పరివాహక గ్రామాల రైతులు ఈ నదిని నమ్ముకుని పంటలు సాగు చేస్తారు. చాపాడు కెసి కాలువకు సాగునీరు ఆలస్యమైన ముందుగా నది పరివాహక ప్రాంతంలో వరి పంటను సాగు చేసేందుకు ఇక్కడి రైతులు సిద్ధంగా ఉంటారు కుందూ నదిలో వర్షపు నీరు ప్రవహించడం వల్ల పరివాహక ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు రాబోయే రోజుల్లో పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

## రాయుడును కలిసిన రాముడు



రాయచోటి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. తన విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతగా గురువారం ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబును శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సుగవాసి ప్రసాద్ బాబు కూడా సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఇద్దరు రాయచోటి రాజకీయాలపై ఏకాంతంగా అర్ధగంట పైన చర్చించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగువాసి పాలకొండ రాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలు సలవాతో సత్కరించారు.. తన గెలుపునకు సహకరించినందుకు రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి బాలసుబ్రమణ్యం కలిసి శాలవాతో సత్కరించారు. రాయచోటి శాసనసభ సభ్యులుగా ఎన్నికైనందుకు బాలసుబ్రమణ్యం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, టిడిపి నేతలు సుగవాసి శ్రీనివాసులు, మదన్మోహన్ రెడ్డి, మంత్రి శివారెడ్డి, దేవగోపాల్ నాయుడు, మన్నేరు రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండిపల్లి, సుగవాసి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తనయుడి కారుపై దాడి

### టిడిపికి చెందిన రెండు కార్లు ధ్వంసం - ముగ్గురికి తీవ్ర గాయాలు
### గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి
### దాడి సంఘటనపై కేసు నమోదు





రాయచోటి, మేజర్ న్యూస్: ప్రభుత్వం మారినా... పాలకులు మారినా.. వైసీపీ నాయకుల దాడులు ఆగలేదు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి వాహనంపై వైసీపీ మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి అనుచరులు దాడి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి మాధవరం గ్రామంలో టిడిపి నాయకుడు సైకం శ్రీనివాసులు రెడ్డి ఏర్పాటు చేసిన డిన్నర్ కు వెళ్లి వస్తుండగా మార్గ మధ్యంలో బోయపల్లి వద్ద టిడిపి నాయకుడు సిద్ధార్థ గౌడ్ బాణా సంచా పేల్చి రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కాసేపు అక్కడే ఉండి ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి రాయచోటికి తిరిగి వచ్చారు. బాణా సంచా పేల్చడాన్ని జీర్ణించుకోలేని వైసిపి మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి అనుచరులు అటుగా వెళుతున్న ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి పయనిస్తున్న వాహనంతో పాటు మరొక వాహనంపై దాడి చేసి వాహనాలను ధ్వంసం చేశారు. అనంతరం టిడిపి నాయకుడు సిద్ధార్థ గౌడ్ పై మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచారు. అడ్డుకోబోయిన సిద్ధార్థ గౌడ్ తల్లి వెంకట లక్ష్మమ్మ, అతని సోదరుడు శివశంకర్, సిద్ధార్థ గౌడ్ కారు డ్రైవర్ శివలపై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి, రూరల్ సిఐ తులసి రామ్, ఎస్సై భక్తవత్సలం బోయపల్లెకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వైసీపీ నాయకుల దాడిలో గాయపడ్డ టిడిపి వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు. దాడిలో గాయపడిన శివశంకర్ పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలించారు.

# డికిటి స్థల వివాదం

### రాజకీయ రంగు పులుముకొని ఘర్షణ



రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట మండలం కొత్త బోయిన పల్లి వై. జంక్షన్ వద్ద డికిటి స్థల వివాదం రాజకీయ రంగు పులుముకొని ఘర్షణ వాతావరణం నెలకొంది. సింగన బోయిన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి పాత ఇనుప సామాన్లు దుకాణం నడిపే నిమిత్తం శివారెడ్డి అనే వ్యక్తి వద్ద రెండు సంవత్సరాల క్రితం లీజుకు స్థలం తీసుకున్నాడు. అంతేకాకుండా ఈ స్థలం పక్కనే ఉన్న ప్రభుత్వ డీకేటి స్థలంలో రెండు రూముల నిర్మాణం తలపెట్టారు. అందులో ఓ రూమ్ శివారెడ్డికి మరో రూమ్ సింగన బోయిన సుబ్రహ్మణ్యం కి ఒప్పందం కుదుర్చున్నారు. అయితే మధ్యలో మరో ఇద్దరు వ్యక్తులు 4లో

## మదనపల్లె సర్వోజన భోధన ఆసుపత్రిలో ఆ ఉద్యోగుల్ని తొలగిస్తాం : ఎమ్మెల్యే



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రిలో ఆ ఉద్యోగులను తొలగిస్తామని ఎమ్మెల్యే షాజహాన్ భాషా తెలిపారు. గురువారం ఉదయం ఆస్పత్రిని తనిఖీచేసిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. డిసిహెచ్ డాక్టర్ రాజశేఖర్ సర్వజన బోధన ఆసుపత్రిలో ఉద్యోగాల నియామకం కోసం సుమారు వందమందికి పైగా నిరుద్యోగుల దగ్గర రెండు లక్షల నుంచి నాలుగు లక్షల వరకు డబ్బు వసూలు చేసి ఉద్యోగాలు కల్పించాడని తనకు ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. లోకల్ వ్యక్తులకు 80% ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అధికారులు అడ్డదారుల్లో గద్దితిని ఉద్యోగాలు కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక్కో ఉద్యోగానికి 7లో

# అధికారులు అప్రమత్తంగా ఉండండి : తహసిల్దార్



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు తహసిల్దార్ వారి కార్యాలయంలో గురువారం కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, ఐఏఎస్ ఆదే శాల మేరకు మండల తహసిల్దార్ బి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు ముగిసిన తరుణంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు మనస్పర్థాలతో ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు గ్రామాలలో ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ సమస్య లను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా పై అధికారులకు సమాచారం అందజేయా లని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, ఎస్సై తిప్పేస్వామి, డిటి హరికుమార్, ఆర్ఐ వీరాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, మండల సర్వేయర్ శ్యామల, వీఆర్వోలు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐ అరుణ్ రెడ్డి విఆర్‌కు బదిలీ



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల అర్బన్ ఎస్సైగా పని చేస్తున్న అరుణ్ రెడ్డిని గురువారం విఆర్‌కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాలు జారీ చేయడంతో అరుణ్ రెడ్డి గురువారం కడప విఆర్ లో రిపోర్ట్ చేసుకున్నట్లు సమాచారం. ఈనెల మూడో తేదీ న పులివెందుల మున్సి పాలిటీ పరిధిలోని ఉల్లిమెల్ల గ్రామా నికి చెందిన టీడీపీ కార్యకర్త నర్రెడ్డి సురేంద్రరెడ్డిపై పులివెందుల పోలీసులు బైండోవర్ కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి సోమవారం పులివెందుల పోలీసులు సురేంద్ర రెడ్డికి ఫోన్ చేసి ఎస్సై అరుణ్ రెడ్డి మిమ్మల్ని పిలుస్తు న్నారని వెంటనే రావాలని ఫోన్ చేయగా అర్ధగంట ఆలస్యం గా వచ్చా డని ఎస్సై మనసులో పెట్టుకొని, సాయంత్రంసార్ నేను ఇంటికి పోవాలని సురేంద్ర రెడ్డి ఎస్సైను అడిగాడని ఇందుకు ఎస్సై అరుణ్ రెడ్డి నీవు అడిగితే ఇంటికి పంపాలా? నేను చెప్పిందే వేదం అని దుర్భాషలాడుతూ, బట్టలు విప్పదీసి తన రూములోనే విచక్షణ రహితంగా బూటు కాలుతో తన్నడంతో పాటు, లాటితో విచక్షణ రహితంగా కొట్టడంతో సురేంద్ర రెడ్డికి కంటిపై గాయమైంది. వెంటనే పోలీసులు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రిమ్స్‌కు తీసుకెళ్లాలని ఆదేశించడంతో కుటుంబ సభ్యులు కడప రిమ్స్‌లో జాయిన్ చేశారు. సురేం ద్రరెడ్డి కడప రిమ్స్ పోలీసు స్టేషన్లో పులి వెందుల ఎస్సై అరుణ్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. సురేంద్ర రెడ్డి ఫిర్యాదు మేరకు రిమ్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆ కేసును పులివెందుల పోలీసులకు బదిలీ చేయడంతో పాటు, కడప ఎస్పీ దృష్టికి తీసు కెళ్లినట్లు సమాచారం. ఈ విషయంపై ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఎస్సై అరుణ్ రెడ్డిని విఆర్‌కు బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన వెంటనే విఆర్‌లో రిపోర్ట్ చేసుకున్నట్లు సమాచారం.

# పీలేరు పంచాయతీ వేలాలు వాయిదా

పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పీలేరు గ్రామపంచాయతీలో ఈనెల 7వ తేదీ జరగవలసిన వారపు సంత, దినసరి కూరగాయల మార్కెట్, జంతు వధశాల, ప్రైవేటు వాహనాల, పంచాయతీ రూములు, ఈనెల 15వ తేదీన తిరిగి వేలంపాటల నిర్వ హిస్తు న్నామని పంచాయతీ కార్యదర్శి గఫూర్ సాహెబ్, సర్పంచ్ షేక్ జీనత్ షఫీ గురువారం తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ వేలాలు వాయిదా వేస్తున్నట్లు వారు తెలిపారు.

# మూడోసారి ప్రధానిగా మోదీ ఎన్నిక కావడంతో స్వీట్లు పంపిణీ చేసిన బీజేపీ నేతలు



చెన్నూరు మేజర్ న్యూస్: కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని ఎన్నుకోవడంతో చెన్నూరు మండల బీజేపీ నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం చెన్నూరు మండల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు,కార్యకర్తలకు స్వీట్స్ పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారథ్యం లో కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి రానుందని ముచ్చటగా మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాని కానున్నారన్నారు. మోడీ హయాంలో ప్రపంచం దేశాల్లో మన భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నో నూతన కార్యక్రమాలు చేపట్టి దేశాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాడిభాస్కర్, రామ సుబ్బ య్య, రెడ్డి ప్రసాద్, రవి, రమణ, శ్రీనివాస్ రాజు, మునిసుబ్బారెడ్డి, సరో జమ్మ, రమేష్ రెడ్డి, వెంకటరమణ, ప్రతాప్, శివరాంరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

# టిడిపి నేత అమీర్‌బాబును కలిసిన మత గురువులు



కడప సిటి మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ విజయ దుందుభి మ్రోగించిన సందర్భంగా గురువారం నగరంలోని కో ఆరేటివ్ కాలనీ ఉన్న అమీర్ బాబు స్వగృహంలో ముస్లిం మత గురువులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని దయవల్ల తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అమీర్ బాబు ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు పదవి వస్తే ప్రజ లకు మరింత సేవచేయగలరని ఆశా భావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా టిడిపి నేత అమీర్ బాబు మాట్లాడుతూ కడపలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో కూడా రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ రావాలని చంద్రబాబు ను ముఖ్యమంత్రి ని చేసుకోవాలని ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన అనుచరు లతో కలిసి తమ పార్టీ కడప టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రతివీధి, ప్రతి ఇంటి గడపకు వెళ్లి మాధవి రెడ్డి గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని చెప్పారు టిడిపి అభ్యర్థిని గెలిపించిన ప్రజలకు ప్రతి నాయకులకు, కార్యకర్తలకు అమీర్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు పులివెందుల పట్టణంలో విద్యుత్‌కు అంతరాయం

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని 33/11 పులివెందుల సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి మైత్రి లేఔట్ ఫీడర్ క్రింద కరెంటు లైన్ల మరమ్మత్తుల నిమిత్తం నాగలకట్ట, ద్వారకా నగర్, మారుతి హాల్ ఏరియా, ఎస్సీబిఐ కాలనీ మరియు మైత్రి లేఔట్ నందు శుక్రవారం ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని జే ఈ కె. రమేష్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి శుభాకాంక్షలు తెలిపిన ఎన్.మునిగోపాల కృష్ణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ మదనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు షాజహాన్ బాషాని మర్యాద పూర్వ కంగా కలుసుకొన్నారు. గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో కలుసుకొని శాసన సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువ,పూలమాలతో సన్మానించారు. పాలనలో అనుభవం గడిచిన షాజ హాన్ బాషా పర్యవేక్షణలో మదనపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో సమగ్రాభి వృద్ధి సారించి మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రగతి పథంలో పయ నిస్తుందని గోపాలకృష్ణ ఆకాంక్షించారు. ఎన్డీఏ పాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నిస్తా యన్నారు. రాష్ట్రం నియోజకవర్గంలో జనరంజక పాలనకు ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు.

# రెడ్డికొట్టాలలో కూటమి కార్యకర్తల సంబరాలు



బద్వేల్ :మేజర్ న్యూస్: కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల గ్రామం లో కూటమి తెలుగదేశం పార్టీ తరపున రెడ్డికొట్టల గ్రామం లో స్థానిక టిడిపి నాయకుడు డాక్టర్ పోలయ్య ఆధ్వర్యంలో గురువారం భారి కేకు ను కట్ చేసి గ్రామ పంచాయతీ ప్రజలు ఎంతో వైభవంగా ఒకరి కోకరు కేక్ తిని పిస్తూ ఆనందోత్సావాలతో సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ కాసల పోలయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ప్రతిష్టాత్మకంగా కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా ప్రజలు ఎంతో నమ్మ కంతో కూటమి విజయానికి కృషి చేసిన మహనీయులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆయన అన్నారు. తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి కూటమి అధికారంలోకి రావడం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృజ్ఞతలు తెలిపారు. పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



తొండూరు. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని తొం డూరు మండల ఇనగలూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం గురువారం ఉదయం ఇనగలూరు గ్రామంలో ఉన్న మురికినీటి కాలువలను శుభ్రం చేయిస్తున్నారు. వర్షాకాలం మొదలవడంతో వర్షాలు వస్తే ఎక్కడికి అక్కడ నీరు చేరి అందులో దోమలు పెరిగి ప్రజలను అనారోగ్య పాలు చేస్తాయని ముందు జాగ్రత్తతో ఈ పారిశు ధ్య పనులను చేయిస్తున్నారు.

# ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సరికొత్త చరిత్ర

## - అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు

## - తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఎన్డిఏ కూటమికి ఏపీ ప్రజలు అండగా నిలిచి అద్భుత విజయాన్ని అందించారని,ఈ ప్రభంజనం రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయమని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక నీరుగట్టువారి పల్లెలో తమ స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి కోసం యువత ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు రాబట్టారని కితాబునిచ్చారు.త్వరలో వైసీపీలో జగన్ తప్ప ఎవ్వరు మిగలరని ఎద్దేవా చేశారు. అక్రమ కేసులు,అరాచకాలతో టిడిపి కార్యకర్తలు,నాయకులను వేధించిన వారికి వడ్డీతో సహా మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. మదనపల్లె నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపిని కసితో గెలిపించి మంచి విజయాన్ని అందించిన ప్రజలకు, ఉమ్మడి పార్టీల కుటుంబ సభ్యులకు చేతులు జోడించి నమస్కరిస్తున్నామన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని వారి సతీమణిని అవమా నించిన నాయకులను ఓటర్లు రాష్ట్రం నుంచి తరిమికొట్టారన్నారు. చంద్రబాబు నాయుడుపైన దాడి చేసిన వారిని, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించిన వారిని వదిలి పెట్టబోమని స్పష్టం చేశారు. పసుపు సైనికుల పార్టీని స్వర్గీయ ఎన్టీఆర్ ఏర్పాటు చేస్తే రెట్టింపు ఫలితాలతో చంద్రబాబునాయుడు పార్టీని నడిపిస్తున్నారు.మదనపల్లి ఎమ్మెల్యేగా గెలిచిన షాజహాన్ భాషకు శుభాకాంక్షలు తెలిపారు.రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో నీతినిజాయితీ ధర్మానికి ఓటర్లు పట్టం కట్టారని ఈ విజయానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులం దరికీ పాదాభివందనం చేస్తున్నట్లు పేర్కొన్నారు.అఖండ భారత దేశంలోనే ఏపీ విజయం చరిత్రలో నిలిచిపోతుందని కితాబునిచ్చారు. రాటకొండ మధుబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన వైసీపీకి ఊహించని ఫలితాలతో ఓటర్లు బంగాళాఖాతంలో కలిపేశారని విమర్శించారు. అనంతరం మోడెం సిద్దప్ప మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధిని విస్మరించినందుకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.కాగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా సేవలు అందించిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబును పార్టీ శ్రేణు లు నాయకులు శాలువ, పూలమాల, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సమావేశంలో తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,గండికోట గణేష్,సర్పంచ్ ప్రభాకర్, శివ, వెంకటేష్, నారాయణ, చౌడప్ప, చేనేత ఐక్య వేదిక నాయకులు నాగరాజు,రమణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నమాచార్య ఈఈఈ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న షేక్ ముక్తియార్ అలీకి జెఎన్‌టియు, అనంతపురం వారిచే పీ.హెచ్.డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాస్ట్ అలకేషన్ ఇన్ ఏ డీరెగ్యులేటెడ్ పవర్ సిస్టమ్ విత్ రిలైబులిటీ ఇండెక్స్ అనే అంశంపై పరిశోధన చేసి నందుకు డాక్టరేట్ ప్రధానం జరిగిందని, ఈయన డాక్టర్ ఎం పద్మలలిత, ఈఈఈ విభా గాధిపతి, అన్నమాచార్య ఇంనీరింగ్ కళాశాల డాక్టర్ ఎన్ విశాలి, ప్రొఫెసర్, డైరెక్టర్ ఆఫ్ ఐసీఎస్, జేఎన్‌టీయు అనంతపురం వారి ఆధ్వర్యంలో ఈ పీహెచ్.డీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. వీరి పరిశోధన వల్ల విద్యుత్ నష్టాలు తగ్గించవచ్చుని డాక్టరేట్ పొందిన షేక్ ముక్తియార్ అలీ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పాగంగిరెడ్డి, ఛైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, అధ్యాపక బృందం షేక్ ముక్తియార్ అలీని అభినందించారు.

# సమ్మర్ క్యాంపును తనిఖీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పట్టణంలోని రామేశ్వరంలో బాలబాలికల గ్రంథాలయ ఆద్వర్యంలో జరుగుతున్న గురువారం వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు నిర్వహించిన సమ్మర్ క్యాంపును జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను సమ్మర్ క్యాంపులో జరిగిన కార్యక్రమల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏటా సమ్మర్ క్యాంపులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నందుకు ఆనందం వ్యక్త పరిచారు. కార్యక్రమంలో విశ్రాంత టైమానికదళ ఎ.ఇ. వెంకట కొండయ్య, ఉపాధ్యాయురాలు యస్.నిర్మలజ్యోతి మాట్లాడుతూ పర్యా వరణం గురించి గాలి నీరు శబ్దం కలుషితమైతే అడవులు పశువులు, పక్షులు భూమి తదితర విషపూరితమై మానవాళికి ముప్పుగామాడు తాయన్నారు. కనుక ప్రతి ఒక్కరు వీలైనపుడు మొక్కలను నాటడం అలవాటు చేసు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బెంద్రాయుడు, వెంకటస్వామి గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్, హైస్కూలు సిబ్బంది రెహ్మాన్ ఖానసారమ్మ 28 మంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అధికార అహంకారానికి ఓటుతో సమాధి కట్టిన ప్రజలు

### జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్

## అంగళ్ళు కూడలికి ఎన్టీఆర్ కూడలిగా నామకరణం



కురబలకోట,మేజర్ న్యూస్ : వైకాపా అధికార అహంకారానికి ప్రజలు ఓటుతో సమాధి కట్టారని అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఎన్నికలకు మూడు నెలల ముందు అంగళ్ళు నందు గల ఎన్టీఆర్ కూడలికి వైఎస్సార్ కూడలిగా నామకరణం చేసి శునకానందం పొందారు. అంతేకాకుండా వైసిపి రంగులు వేసి జెండాలు కట్టారు.ప్రజలు వారి అరాచకాలను దృష్టిలో ఉంచుకొని ఈనెల నాలుగో తేదీ వెలువడిన ఫలితాల్లో కూటమికి గతంలో ఎన్నడూ లేని విధంగా 164 అసెంబ్లీ స్థానాలను కట్టబెట్టి వైకాపాను చావు దెబ్బకొట్టారన్నారు. గురువారం తిరిగి అదే కూడలి వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,కేక్ కట్ చేసి,పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి టీడీపీ జెండా ఏర్పాటు చేసి ఎన్టీఆర్ కూడలిగా నామకరణం చేసి సంబరాలు చేసుకోవడం ఆ కిక్కే వేరుగా ఉందని రాజంపేట బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో రాక్షస పాలన అంత మైందని, ఇక సంక్షేమ పాలన మొదలవుతుందన్నారు. వైకాపా అరాచకాలు, దౌర్జన్యాలతో ఏపీని సర్వనాశనం చేశారన్నారు. దీంతో ప్రజలు కూటమికి జైకొట్టి వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. కార్యక్రమంలో రుద్ర బాలకృష్ణ, నామ్ శీనా, లక్ష్మన్న సార్, అయూబ్, నర్లపల్లి సదా శివ, అశోక్, సురేష్, ఆలం వలి, బాలకృష్ణ, జీవ రత్నం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో నీటి కష్టాలు




బద్వేల్ మేజర్ న్యూస్ :బద్వేల్‌లో మున్సిపల్ కమిషనర్ గా వచ్చాను దోచుకొని వెళ్దాం అనే పద్ధతిలో నకిలీ పట్టాలకు ఎన్వోసీలు ఇచ్చి డోర్ నెంబర్లు ఇచ్చే పనిలో బిజీగా ఉన్నారు లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ బద్వేలు పట్టణ ప్రజల బాగోగులు మరిచారని బద్వేలు పట్టణంలో వారం రోజులైనా నీళ్లు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న వైఖరి చూస్తే అందుకు నిదర్శనంగా కనబడుతుందని నిర్లక్ష్య ధోరణి మరియు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే బద్వేలు పట్టణంలో పెద్ద ఎత్తున నీటి కొరతతో ప్రజలు కొట్టుమిట్టాడే దయనీయ పరిస్థితి నెలకొన్నదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేలు పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు ఆరోపించారు మున్సిపల్ కమిషనర్ ఏమాత్రం బద్వేలు పట్టణ ప్రజల బాగోగులు పట్టించుకోవడంలేదని కనీసం మంచినీరు కూడా అందించలేని దయనీయమైన పరిస్థితుల్లో బద్వేలు మున్సిపాలిటీ ఉన్నదని పేదలునివసించే కాలనీలకు వారం పది రోజులైనా నీరు అందకపోవడం పెద్దలు నివాసం ఉన్నా చోట రోజు మార్చి రోజు నీళ్లు అందించడం మున్సిపల్ కమిషనర్ కు ఆ గొప్పతనం దక్కుతుందని పేదల పట్ల నిర్లక్ష్యం చూపుతున్న మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని అతను చేసిన అవినీతిపైన ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని రెవెన్యూ వాళ్ళు చేయాల్సిన పని మున్సిపల్ కమిషనర్ నకిలీ పట్టాలకు ఎన్వోసీలు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని వారన్నారు. కమిషనర్ వైఖరి మార్చుకొని పేదలను పెద్దలను ఒకే పద్ధతిలో మున్సి పాలిటీలో ఉన్న 35 వార్డులలో నీటి కొరత లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా కమిషనర్ తగు చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని సిపిఐ బద్వేలు పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకట రమణ హెచ్చరించారు. ఈరోజు ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం జె.వి భవనం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ బద్వేలు పట్టణ నాయకులు బ్రహ్మయ్య చంద్ర నాగసుబ్బయ్య రమణయ్య మోహన్ రెడ్డి రామసుబ్బారెడ్డి ఓబుళపతి రాజకుమార్ గౌరీ నాగజ్యోతి పాల్గొన్నారు.

# శనీశ్వరుడికి తైలాభిషేకం ప్రత్యేక పూజలు



సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కనములోపల్లె సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వర స్వామి దేవాలయం నందు గురువారం అమావాస్య, శనీశ్వరుని జయంతి కావడంతో స్వామివారికి తైలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన భాకరాపేట సర్పంచి ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసిం హారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వర్షం పడితే చాలు బురదమయం

ఇది సెంట్రల్ బోలేవార్డ్ పరిస్థితి - కోట్లు ఖర్చుపెట్టిన ప్రజలకు తప్పని తిప్పలు





పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సెంట్రల్ బోలే వార్డ్ వల్ల పులివెందుల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. చిన్న వర్షం పడితేనే రోడ్లన్నీ జలమయమైపోయి వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సెంట్రల్ బోలే వార్డుకు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన అధికారులు. కేవలం కాంట్రాక్టర్ కు లబ్ది కలిగించడం కోసమే ఈ పనులు చేశారా అన్నట్లుగా ప్రజల నుంచి ప్రశ్నలు మొదలవుతున్నాయి. పులివెందుల పట్టణంలోని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణలోనే సెంట్రల్ బోలే వార్డు పనులు జరిగాయా లేక కాంట్రాక్టర్ తన సొంత తెలివితేటలతో సెంట్రల్ బోలేవార్డును నిర్మించార అన్న సందేహాలు మొదలవుతున్నాయి. చిన్నపాటి వర్షం పడితేనే సెంట్రల్ బోలే వార్డులో ఎక్కడ చూసినా నీరు నిలుస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నాయి. ఇక షాపుల యజమానులకైతే అక్కడ నిలిచిన మురికినీటితో బురదతో తిప్పలు తప్పడం లేదని అంటున్నారు. గతంలో వర్షం వస్తే ఎక్కడ చూసినా నీరు నిలుస్తుంది అన్న ఉద్దేశంతో సెంట్రల్ బోలే వార్డుపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మించామని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఉన్నతాధికారుల లోపాయకారి పర్యవేక్షణ ఉండడం వల్ల కాంట్రాక్టర్ తన వద్ద ఉన్నటువంటి మేస్త్రీలతో ఈ పనులు చేయించారని అందువల్లనే ఎక్కడ చూసినా ఈ విధంగా నీరు నిలుస్తోందని అంటున్నారు. సెంట్రల్ బోలే వార్డుకు వేసినటువంటి రోడ్డు ఎక్కడ చూసిన ఎత్తు ఫలాలు ఉండడం వల్లనే అక్కడ వర్షం వస్తే నీరు బయటకు వెళ్లడం లేదని ప్రజలు అంటున్నారు. ఈమాత్రం కూడా జ్ఞానం లేకుండా సంబంధిత కాంట్రాక్టర్ అధికారులు పనిచేశారు అని ప్రజలు అంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఈరోజు వర్షపు నీరు ఇలా ఎక్కడికక్కడ నిలిచిపోతున్నదని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా ఇప్పటికైనా సెంట్రల్ బోలేవార్డులో నిలుస్తున్న నీరు బయటకు వెళ్లేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలతో పాటు అక్కడ ఉన్న వ్యాపారులు కోరుతున్నారు.

# డికిటి స్థల వివాదం

మొదటిపేజీ తరువాయి

ఆ స్థలం తమదంటూ అడ్డు తగిలారు. ఈ నేపథ్యంలో ఎస్సీ సమాజిక వర్గం చెందిన సింగన బోయిన సుబ్రహ్మణ్యం వారితో గొడవకు దిగి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. ఆ గొడవ సద్దుమనగగా, ఇప్పుడు ఇటీవల జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో సుబ్రమణ్యం తనయుడు ఎల్లాగడ్డ లోని పోలింగ్ బూత్ లో టిడిపి ఏజెంట్ గా కూర్చున్నాడు. వైసీపీ నాయకుడు అన్న శివారెడ్డి సుబ్రమణ్యం కొడుకు టిడిపి ఏజెంట్ గా కూర్చోవడంతో ఆగ్రహించి, ఒత్తిడి చేసి తమకు రూములు,వ్యాపార పరంగా స్థలము లేకుండా,లీజు స్థలము రద్దు చేసుకుని ఇనప సామాన్లు తొలగించాలని యజమాని శివారెడ్డి ఒత్తిడి చేశారు. సుబ్రహ్మణ్యం తొలగించక పోవడంతో, ఇటీవల స్థల యజమాని జెసిబి తో ఇనుప సామాన్లు ఉన్న గోడౌన్ గేట్లను తొలగించి,వాటి స్థానంలో మట్టి దెబ్బలు వేశారు.గడువు ఇచ్చినట్లయితే తాము నష్ట పోకుండా తొలగించే వారమని,ఇప్పుడు దౌర్జన్యంగా తొలగించడంతో తాము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా దీనిపై స్థల యజమాని మాట్లా డుతూ స్థల వివాదం రాజకీయం చేయడం తగదని అన్నారు.స్థలం లీజుకు ఇచ్చి ఇప్పుడు సుబ్రమణ్యం ని ఖాళీ చేయ మంటే చేయకుండా కారణాలు చెబుతున్నాడు. ఇటీవల స్థలంలో నోటిస్ కూడా అంటిచాము,అయిన వారు లెక్క చేయకుండా మాపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ స్థలంలో రూములను నిర్మించు కొని అది తమదంటే తమదంటూ వాదించుకోవడం గొడవలు చేసుకోవడం వరకు వెళ్లినా, రెవెన్యూ అధికారులు ఆ స్థలం ప్రభుత్వ స్థలం అని స్వాధీనం ఎందుకు చేసుకోవడం లేదో అని పలువురు చర్చించుకుంటున్నారు.



# ఎమ్మెల్యే తనయుడి కారుపై దాడి





అనంతరం సిద్ధార్థ గౌడ్ రాయచోటి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి సంఘటనపై అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలు సుబ్బారెడ్డి కారు డ్రైవరు కుమార్, మల్లు, వెంకీ, ఎర్రబయన్న, నల్ల బయన్న, అమర్నాథ్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, జనార్దన్ రెడ్డిలతోపాటు మరికొందరు ఉన్నట్లు గాయపడిన వారు తెలిపారు. దాడి చేసిన వైసిపి నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయాలని రాయచోటి డిఎస్పి రామచంద్రరావును ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాయచోటిలో టిడిపి గెలుపును జీర్ణించుకోలేని కొందరు వైసీపీ నాయకులు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడంతో పాటు దాడులకు తెగబడడం తగదని ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డిని కలిసిన టిడిపి నేతలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ :తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల్ రెడ్డి (వాసు)ను సిద్ధవటం మండలం టిడిపి నాయకులు కలిశారు కడపలోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువ పుష్పగుచ్చాలతో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సిద్ధవటం టిడిపి నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి సాధించిన విజయాలపై హర్షం వ్యక్తం చేశారు ప్రజలు ఎన్డీఏ కూటమిని బ్రహ్మరథం పట్టారని చంద్రబాబు నాయుడు సారథంలో మరోసారి కడప జిల్లా అభివృద్ధి బాటలో నడుస్తుంది అన్నారు అలాగే టిడిపి విజయానికి విశేష కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు దారపునేని రాజేష్ నాయుడు (రాజా ) ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు , ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, శివుని పల్లె గాలి సుబ్బయ్య యాదవ్, కడపయపల్లె పాలకొండయ్య యాదవ్, అయ్యప్ప నాయుడు, నాగభూషణం నాయుడు, ఈశ్వరయ్య నాయుడు, రాము, లక్ష్మీ నరసయ్య, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మదనపల్లెలో టిడిపి జెండా ఎగరడం గర్వంగా ఉంది

బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేసిన పసుపు సైనికులకు, అభిమానులకు జనసేన,బిజెపి కార్యకర్తలకు తెలుగు తమ్ముళ్లు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక నీరుగట్టువారి పల్లిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర చేనేత నాయకులు,జిల్లా ఆసుపత్రి కమిటీ మాజీ సభ్యులు బొమ్మిశెట్టి పురుషోత్తం,కోళ్లబైలు శ్రీనివాసులు నాయుడులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో 34,35 వార్డుల్లో మరియు కోళ్లబైలు పంచాయతీలో టిడిపికి అత్యధిక మెజారిటీని అందించి అండగా నిలిచిన ఓటర్లకు,చేనేత కార్మికులకు, రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. నియోజకవర్గంలో గడిచిన దశాబ్ద కాలానికిపైగా అధికారానికి దూరంగా ఉన్నా,పార్టీ విజయం కోసం అహర్నిశలు అశ్రమించిన పసుపు సైనికులకు,అక్రమ కేసులను ఎదుర్కొని ఇబ్బందులు పడ్డ కార్యకర్తలకు,ఎన్డీఏ కూటమి విజయం కోసం కసితో పనిచేసిన ఉమ్మడి పార్టీ శ్రేణులకు వైకాపాను ధీటుగా ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. మదనపల్లె నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం పార్టీతోనే అది సాధ్యమన్నారు. ఈ క్రమంలో మంచినికోరుతూ, మేలును ఆశించి పార్టీ విజయానికి సహకారం అందించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు, యువతకు, మహిళలకు,చేనేత కార్మికులకు ధన్యవాదములు చెప్పారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వంలో నియోజకవర్గం మరింత పురోభివృద్ధి సాదిస్తుందన్నారు.అనంతరం పట్టణ ఉపాధ్యక్షుడు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరేసినందుకు నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు ఎం.ప్రభాకర్, ఐటీడీపి అన్నమయ్యజిల్లా ఉపాధ్యక్షులు మదనపల్లి నియోజకవర్గం టీడీపీ చేనేత కమిటీ అధ్యక్షులు వేల్పుల వెంకటేష్, జయచంద్ర, బాలమాలి శేఖర్, వై.యస్.నాయుడు, ప్రతాప్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవి రెడ్డిని కలిసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: 2024లో జరిగిన సార్వత్రిక ఎలక్షన్లలో కడప ఎం ఎల్.ఏ గా ఘణ విజయం సాధించిన రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ని గురువారం ఆమె స్వగృహంలో కడప నగర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి, పూలబొకేతో అభినందించారు ఇందు లో ఆదరణ షెల్టర్ (బి.సి.ఎల్.డి.ఎస్) నిర్వాహకులు సి హెచ్ విజయ బాబు చదిపిరాళ్ల, స్నేహాలయ యాగప్ప, నవజీవన్ రాజశేఖర్, ఆదరణ షెల్టర్ మేనేజర్ అనూష సన్నెబోయిన, వరద ఆది సంస్థ బ్రహ్మయ్య యాదవ్, బాసట సంస్థ ఈశ్వరయ్య, సహస్ర సంస్థ నాగ మల్లారెడ్డి, శక్తి మహిళా మండలి సరస్వతి, స్టార్ ఫౌండేషన్ చిన్న గురవయ్య, నారాయణ సంస్థ సాయి తదితరులు ఉన్నారు

# క్యాన్సర్ రహిత సమాజం కోసం కృషి చేయాలి



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: క్యాన్సర్ వ్యాధి రోజురోజుకు అత్యధికంగా వ్యాపిస్తోందని ఈ వ్యాధి బారినపడి ప్రాణాలు కోల్పోతున్న సందర్భంలో క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన అవగాహన కలిగి ఉండడం వల్ల మరణాలను తగ్గించవచ్చు. ఈ విషయం ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం క్యాన్సర్ వ్యాధిని గుర్తించడం కొరకు ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతున్నది. ఈ ట్రైనింగ్ నందు నోటి సంబంధించిన క్యాన్సర్లు, రొమ్ము క్యాన్సరు, గర్భాశయ క్యాన్సరు ముందుగానే ఏ విధంగా గుర్తించాలి, దానికి ఏ మందులు వాడాలి అనే అంశాలు తెలియజేయడం జరుగుతుంది. దీని ద్వారా 30 సంవత్సరాలు పైబడిన వారికి స్క్రీనింగ్ నిర్వహించి క్యాన్సర్ సంబంధిత లక్షణాలను ముందే నిర్ధారించి తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుంది. దీనితోపాటు ఇదివరకు చేసిన డయాబెటిక్, బిపి క్యాన్సర్ ను స్క్రీనింగ్ చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్, జిజి హెచ్ సూపరిండెంట్ డాక్టర్. సుర్వేస్వర్ రెడ్డి, జి జి హెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, ప్రోగ్రాం ఆఫీసర్స్, డాక్టర్ రమేష్ ఎన్ సి డి(ఎన్ సి డి) డాక్టర్ జీవనప్రియా, ఖాజా మొద్దీన్ ఏపడమాలజిస్ట్ డి హెచ్, ఏహెచ్, సిహెచ్‌సి లకు చెందిన వైద్యులు పాల్గొన్నారు

# ప్రజాభిమానంతో గెలిచాం



ఖాజీపేట మేజర్ న్యూస్: చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఖాజీపేట మండలంలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ రావడం చాలా సంతోషంగా ఉందని ఖాజీపేట మండల ప్రజలకు టిడిపి మైనార్టీ నాయకుడు సిద్దారం ఖదిరుల్లా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజాభిమానంతో గెలిచామే తప్ప ట్యాంపరింగ్ వల్ల కాదన్నారు. కొంతమంది వైసీపీ నాయకులు ట్యాంపరింగ్ వల్ల గెలిచామని అవాక్కులు చవాకులు పేలడం మానుకోవాలని హితవుపలికారు. 2019 ఎన్నికల్లో మీరు ట్యాంపరింగ్ చేసి ఉంటే 150 సీట్లు వచ్చాయా అని అన్నారు. ప్రజా తీర్పును వైసీపీ నాయకులు గౌరవించాలని ప్రజా తీర్పున అవహేళన చేయడం సరైన పద్ధతి కాదని ఖదిరుల్లా మండి పడ్డారు. కార్యక్రమంలో ఖదిరుల్ల, బ్రదర్స్, ఇబ్రహీం,అజమతుల్ల, జాఫర్, సునీల్, అబ్దుల్లా, ఆసీఫ్, అర్షద్,మహమ్మద్ పాల్గొన్నారు.

# మదనపల్లెలో టిడిపి జెండా ఎగరడం గర్వంగా ఉంది

## – బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి

మదనపల్లె,మేజర్ న్యూస్ : 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేసిన పసుపు సైనికులకు, అభిమానులకు జనసేన, బిజెపి కార్యకర్తలకు తెలుగు తమ్ముళ్లు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక నీరుగట్టువారి పల్లిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర చేనేత నాయకులు, జిల్లా ఆసుపత్రి కమిటీ మాజీ సభ్యులు బొమ్మిశెట్టి పురుషోత్తం,కోళ్లబైలు శ్రీనివాసులునాయుడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో 34,35 వార్డుల్లో కోళ్లబైలు పంచాయతీలో టిడిపికి అత్యధిక మెజారిటీని అందించి అండగా నిలిచిన ఓటర్లకు,చేనేత కార్మికులకు, రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.నియోజకవర్గంలో గడిచిన దశాబ్ద కాలానికిపైగా అధికారానికి దూరంగా ఉన్నా, పార్టీ విజయం కోసం అహర్నిశలు అశ్రమించిన పసుపు సైనికులకు,అక్రమ కేసులను ఎదుర్కొని ఇబ్బందులు పడ్డ కార్యకర్తలకు, ఎన్డీఏ కూటమి విజయం కోసం కసితో పనిచేసిన ఉమ్మడి పార్టీ శ్రేణులకు వైకాపాను ధీటుగా ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. మదనపల్లె నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం పార్టీతోనే అది సాధ్యమన్నారు.ఈ క్రమంలో మంచినికోరుతూ, మేలును ఆశించి పార్టీ విజయానికి సహకారం అందించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు, యువతకు, మహిళలకు, చేనేత కార్మికులకు ధన్యవాదములు చెప్పారు. ఎమ్మెల్యే షాజ హాన్ బాషా నాయకత్వంలో నియోజకవర్గం మరింత పురోభివృద్ధి సాదిస్తుందన్నారు. అనంతరం పట్టణ



ఉపాధ్యక్షుడు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరేసినందుకు నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, ఓటరు దేవుళ్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే శక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు ఎం.ప్రభాకర్, ఐటీడీపి అన్నమయ్యజిల్లా ఉపాధ్యక్షులు మదనపల్లి నియోజకవర్గం టీడీపీ చేనేత కమిటీ అధ్యక్షులు వేల్పుల వెంకటేష్, జయచంద్ర, బాలమాలి శేఖర్, వై.యస్.నాయుడు, ప్రతాప్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాధవీ రెడ్డి దంపతులకు ఘన సన్మానం

## బద్వేల్ టిడిపి సీనియర్ నేత కొంకుల రాంబాబు



బద్వేలుమేజర్ న్యూస్: నేటి సార్వత్రిక ఎన్నికలలో కడప పట్టణంలో టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించిన శ్రీమతి మాధవిరెడ్డి కి మరియు కడప జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి దంపతులకు జిల్లా కేంద్రమైన కడపలోని వారి నివాస గృహంలో గురు వారం బద్వేలు సీనియర్ టీడిపి నాయకులు కొంకుల రాంబాబు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి తమ అభినందనలు తెలియజేశారు. అనంతరం శాలువా పూలమాల ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బద్వేలు నియోజక వర్గంలో ని టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శాలువా పూలలు, బొకేలు, సమర్పించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు శ్రీనివాసులు, వెంకటరమణ, అంజి, కేశవ రామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే మాధవికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అందరినీ పలకరించి కృతజ్ఞతలు తెలిపారు.

# టి.కమ్మపల్లెలో టీడీపి విజయోత్సవాలు



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం టి.కమ్మపల్లిలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్నటువంటి శుభ సందర్భంగా మరియు రైల్వే కోడూరు తెలుగుదేశం, జనసేన, బి.జె.పి ఉమ్మడి అభ్యర్థి ఆరవ శ్రీధర్ ఘన విజయం సాధించినందుకు, టి.కమ్మపల్లి గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లికి పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేసారని పుల్లంపేట మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల. చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. కార్యక్రమంలో బలగాల వెంకటసుబ్బయ్య, లింగుట్ల కోటి, ముమ్మినేని. చంద్రబాబు, కాపెర్ల. వెంకట నారాయణ,పిడికిటి. శ్రీనివాస రావ్, సుబ్బరాయుడు,రాధాకృష్ణ, సురేంద్ర తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# షా సోషల్ జస్టిస్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా సుంకేసుల బాదుల్లా



కడప ఏడురోడ్ల మేజర్ న్యూస్: షా సోషల్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా సుంకేసుల బాదుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు గా పగిడాల పెద్దన్న లు నియమితులయ్యారు గురువారం షా మహ్మద్ షా సోషల్ జస్టిస్ ఆఫీస్ నందు షా ఆధ్వర్యం లో సమావేశం జరిగింది షా సోషల్ జస్టిస్ కు మానవ హక్కుల పరిరక్షణ కు చేసిన కృషిని గుర్తించి ఏపీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా సుంకేసుల బాదుల్లా ను ట్రేడ్ యూనియన్ %డ% లేబౌర్ యూనియన్ కు రాష్ట్ర అధ్యక్షులు గా పగిడాల పెద్దన్నలను నియమించి దానికి సంబంధించిన పత్రాలను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఈ పదవులు ఇచ్చిన షామహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు ఈ సమావేశంలో నేషనల్ డైరెక్టర్ డా అస్మా బేగం జిల్లా సెక్రటరీ డా ఫరీద్, జిల్లా నాయకులు సిద్దయ్య సురేష్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

# వర్షపు నీటితో చెరువును తలపిస్తున్న ఆస్పత్రి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓ విచిత్రమైన సమస్య ఎదురయింది. ఆసుపత్రిలో నీటి సమస్య ఒకటి అయితే ఆసుపత్రి ముందు వర్షపు నీటి మడుగులు ఏర్పడడం రెండో సమస్య. ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో ఓపి రోగులు, అత్యవసర కేసులు, కు.ని ఆపరేషన్లు, సాధారణ సర్జరీలు జరుగుతూ ఉంటాయి. రెండు మాసాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో నీరు లేక ఆసుపత్రి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పరిష్కారానికి మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య స్థానికంగా గల వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని కొని ఆసుపత్రి అవసరాలను తీర్చి నెట్టుకొస్తున్నారు. బోరు పని చేయక పోవడంతో నీటి సమస్య ఏర్పడినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఈ సమస్య ఓవైపు వెంటాడుతుంటే ఈ మధ్య కురిసిన వర్షాలకు ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద వర్షపు నీటితో మడుగులు ఏర్పడి రోగుల రాకపోకలతో పాటు ఎమర్జెన్సీ వాహనాలు రావడానికి పడరాని పాట్లు పడుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్థానిక రోగులు కోరుతున్నారు.

# ఏపి ప్రజా తీర్పును గౌరవిస్తాం

**చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు**



వేంపల్లె, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంపై రాష్ట్ర ప్రజలు ఇచ్చిన ప్రజా తీర్పును గౌరవిస్తున్నట్లు ఆప్ జిల్లా కోఆర్డి నేటర్ రహంతుల్లా అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హోరా హోరిగా జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యాన్ని బలపరిచినట్లని పేర్కొన్నారు. అలాగే టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక శుభాకాం క్షలు తెలియజేశారు. రాష్ట్ర సమస్యలైన ప్రత్యేకహోదా, పోలవరం, విశాఖ రైల్వేజోన్, పారిశ్రామిక కారిడర్ తదితర అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి నమ్మకద్రోహం చేస్తూ వస్తుందన్నారు. గతంలో వీటిపై చంద్రబాబు ధర్మాపోరాట దీక్ష చేశారన్నారు. అలాగే ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తమ పోరాట ధర్మాధీక్షకు మద్దతు తెలిపారన్నారు. ఎన్డీఏ కూటమి అయినా బిజెపిని మరోసారి నమ్మి మోసపోకుండా, ఇండియా కూట మికి మద్దతిచ్చి బలపరచాలని కోరారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఏపికి 10 ఏళ్లు ప్రత్యేకహోదా, పోలవరం, విశాఖ రైల్వేజోన్, ఉచిత విద్య, వైద్యం, విద్యుత్ తదితర హామీలు అమలు చేస్తామని, రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలు అమల్లోకి తెచ్చి, రాష్ట్రాన్ని, దేశాన్ని ఇండ ియా కూటమి ద్వారా అభివృద్ధి పథంలో నడిపే దిశగా నిర్ణయం తీసుకోవాల న్నారు. ఇండియా కూటమితోనే దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, రక్షణ తది తర అంశాలపై భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఇండియా కూటమికి మద్ద తిచ్చి రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలపాలని టిడిపి, జనసేన, వైకాపాలకు ఆయన కోరారు.

# వీరబల్లిలో ఎప్పటికైన టీడీపీ జెండా ఎగురవేస్తాం

**ఎన్నికల్లో కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: శ్రీధర్ రెడ్డి**



వీరబల్లి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో టీడీపి ఎక్కువ అసెంబ్లీ స్థానాలను సాధించిందని ఎప్పటికైనా వీరబల్లిలో టీడీపి జెండాను ఎగుర వేస్తామని మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి అన్నా రు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికలలో టీడీపి అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ ఎన్నికల్లో నా విజయానికి శక్తికి మిం చి కృషి చేశానన్నారు. జగన్ రెడ్డి పాలన పట్ల రాష్ట్రమంతటా వ్యతిరేకపవ నాలు చూపించినా ఇక్కడ జగన్ రెడ్డినే ఎన్నుకొన్నారని,రాష్ట్రమంతటా పార్టీ విజయదుందుబి మోగించినందుకు ఆనందం గా ఉన్నా వీరబల్లి లో మంచి ఫలితాలు సాధించలేక పోయామే అనే ఆవేదన ఉందన్నారు. ఏనాడైతే టీడీపీ జెండా ఎగురుతుందో ఆనాడే నాకు తృప్తి, సంతృప్తి అన్నారు. రాబోయే రోజు ల్లో మీ అందరి సహకారంతో వీరబల్లి ప్రజల్లో సైతం మార్పు తెస్తాం అని వీరబల్లి లో కుడా టీడీపీ జెండా ఎగురవేస్తాం అనే నమ్మకం మాకుందన్నారు.

# బహుమతుల ప్రధానోత్సవం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల గ్రంథాలయంలో జరుగు తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో జరిగిన వివిధ రకాల పోటీలలో ప్రతిభ చూ పిన విద్యార్థులకు గురువారం విశ్రాంత డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ.డాక్టర్ మా ర్కా రెడ్డి, జెవివి నాయకులు దాదాపీర్,గఫార్ ల చేతుల మీదుగా బహుమతు లు అందజేశారు. గత 22 రోజులుగా పోరుమామిళ్ల గ్రంథాలయంలో లైబ్రే రియన్ అఫ్రిది ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక సహకారంతో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో ప్రతిరోజు 50 మంది విద్యార్థులు పాల్గొంటూ దినపత్రికలు, కథల పుస్తకాలు, మహనుభావుల జీవిత చరిత్రలు చదువుకుంటున్నారు. క్యారమ్స్,చెస్ తదితర ఆటలు ఆడుతూ ఉన్నారు. గత వారం రోజులుగా విద్యార్థులకు పద్యాలు, కథలు, నృత్యం, చిత్రలేఖనం తది తర అంశాలలో పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వి ద్యార్థులతో పాటు హాజరైన 50 మంది విద్యార్థులకు గురువారం బహుమతు లు అందజేశారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ అఫ్రిది మాట్లాడుతూ ఈనెల7వ తేదీ శుక్రవారంతో సమ్మర్ క్యాంపు ముగుస్తుందన్నారు.

# మొక్కు తీర్చుకున్న టిడిపి శ్రేణులు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : తమ అధినాయకుడు ముఖ్యమంత్రి కావాలని మొక్కుకున్న టిడిపి కార్యకర్తల కోరిక నెరవేరడంతో బుధవారం అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం దిగువరాచపల్లి గ్రామం వంగిమళ్ళ పెద్దూరు కస్పాలో టిడిపి నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు, హిందువులు వేర్వేరుగా ప్రార్థనలు, పూజలు చేసి మొక్కు తీర్చు కున్న సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే వీరబల్లి మండలం దిగువరాచపల్లి గ్రామం వంగిమళ్ళ పెద్దూరు కస్పాలో టిడిపి మైనార్టీ నాయకులు చాన్ భాష జెండాను ఏర్పాటు చేసి బ్యాండ్ మేళాలు మధ్య బాణాసంచా పేలుళ్ల నడుమ గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాలో ఉంచి టిడిపి నాయకులు, వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్ రెడ్డి తో పాటు ముస్లిం మైనార్టీలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. టిడిపి మైనార్టీ నాయకులు, వార్డు మెంబర్ సలీం, జనసేన పార్టీ నాయకులు అలీ కుమార్ ల ఆధ్వర్యంలో దర్గాలో 101 టెంకాయలు కొట్టి ప్రార్థనలు చేసి మొక్కుబడి తీర్చుకున్నారు. అనంతరం టిడిపి బీసీ నాయకులు మునెయ్య ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ఆలయం ఎదుట ఉన్న ధ్వజస్తంభం వద్ద 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబ డులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వీరబల్లి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ల సురేంద్ర, వార్డు మెంబర్లు రాయచోటి రామాంజులు, రఫీ, తాజీర్, మాబాషా, సుబ్బరాయుడు, గౌస్ మోదిన్, డాక్టర్ శ్రీను, భాషు, దర్బా ర్, బాబ్జి, కమ్రుద్దీన్, తోళ్ల వెంకటరమణ, చింతతి రామయ్య, రామ్మోహన్, గడికోట వెంకటరమణ, ప్రసాద్, మురళీ, రమేష్, చంద్రశేఖర్, మాతంగి రవి, కదరయ్య, వేణుగోపాల్, ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం,రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం అభివృద్ధికి సంకేతం

**విజయం సాధించిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే,ఎంపీలకు శుభాకాంక్షలు**
**ఏపీ బిసిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ హర్షం**




మదనపల్లె, మేజర్‌న్యూస్: తాము మద్దతునిచ్చిన ఎన్డీఏ కూటమి కేంద్రం, రాష్ట్రంలో విజయం సాధించడంపై ఏపీ బిసిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయానికి సహకరించిన బీసీ హక్కుల పోరాట సమితి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే 2024 ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే,ఎంపీలకు శుభాకాంక్షలు చెప్పారు.మదనపల్లి నియో జకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన షాజహాన్ బాషాకు అభినందనలు తెలిపా రు. తన మాటను గౌరవిస్తూ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి గెలుపుకు శక్తి వంచనలేకుండా బిసి హక్కుల పోరాట సమితి ప్రతినిధులు అండగా నిలిచా రని పేర్కొన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన వ్యక్తి పల్లా శ్రీనివాస యాదవ్ అని గుర్తు చేశారు.అలాగే ఇంతటి విజయం సాధించిన ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు చెప్పారు.కాగా త్వరతో కేంద్ర, రాష్ట్రాలలో అధికారం చేపట్టనున్న ఎన్డియే కూటమి ప్రభుత్వాలు ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రజలకు,యువతకు,రైతులతో పాటు అన్నివర్గాలకు న్యాయం చేయాలని కోరారు.ఆ నమ్మకంతోనే తాము మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రజల అభీష్టం మేరకు ప్రజారంజక పాలన సాగించి,అభివృద్ధి చేయడంలో, సమస్యల పరిష్కరించడంలో అందరి హృదయాన్ని గెలుచుకోవాలని ఆకాంక్షిం చారు. ఆదేవిధంగా బీసీలకు అన్నివిధాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత నిచ్చి వారికి రాజకీయంగా, ఆర్థికంగా, సామజికంగా రాణించేందుకు అవకా శాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు వై.వి.శేఖర్ నాయుడు,సి.రామలింగయ్య,పి.వెంకటరమణ,చిన్న రెడ్డప్ప,పి.వెంకటరమణ, రామకృష్ణ, అన్వర్ బాషా, గురుమూర్తి, వి.రఘు, బి.రమణ, శ్రీనివాసులు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# గోపవరం రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్‌పై సమీక్ష శిక్షణ



గోపవరం మేజర్‌న్యూస్: గురువారం బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధి లోని గోపవరం మండలానికి చెందిన రైతు భరోసా కేంద్రం సహాయకులకు ఖరీఫ్,24 సీజన్ సమాయత్తంపై మండల వ్యవసాయ అధికారి, జి.రామకృ ష్ణయ్యతో కలిసి స్థానిక బద్వేలు అర్బన్ రైతు భరోసా కేంద్రం నందు శిక్షణ మరియు సమీక్ష నిర్వహించారు. జీలుగ,జనుము,పిల్లి పెసర వంటి పచ్చి రొట్ట ఎరువుల విత్తన పంపిణీ, రసాయనిక ఎరువులు సరఫరా ప్రణాళిక వంటి అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ చాలా ఆశాజనకంగా ఉంది రైతులకు సాంకేతిక సలహాలు ఇవ్వడం తప్పనిసరి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి ప్రస్తుతం సాగులో ఉన్న పంటలపై చీడ పీడలను గుర్తించి రైతులకు సస్య రక్షణ చర్యలు సూచించాలని రైతులకు అందుబాటులో ఉండాలి రైతు భరోసా కేంద్రం రికార్డులను ఎప్పటి కప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రతి పంట సాగులో విత్తన శుద్ధి,ఉత్తమ యాజమాన్య పద్ధతులు,అవలంబించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి పని చేసే రైతుల సంఖ్య విస్తీర్ణము పెంచాలి క్షేత్ర స్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బద్వేలు మండల వ్యవసాయ అధికారి కె.జి. రామకృష్ణయ్య రైతు భరోసా కేంద్రం సహాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు తెలియజేశారు.

# నిట్ ఇంటర్నషిప్‌కు మిట్స్ విద్యార్థుల ఎంపిక



కురబలకోట, మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ మూడవ సంవత్సరము చదువుతున్న లేపాక్షి,సుశాంత్ రెడ్డి, జస్వంత్, యశ్వంత్ కుమార్, జాహ్నవిలు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పుదు చ్చేరిలో 6 వారాల పాటు ఇంటర్న్‌షిప్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.విద్యార్థులు యొక్క సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమని,ప్రస్తుతం ఉన్న లేటెస్ట్ టెక్నాలజీ అయిన మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ పై ఈ ఆరు వారాల పాటు ఇంటర్న్షిప్ చేస్తారని ఆయన అన్నారు. ఈ నెల 10వ తేదీన ఈ ఇంట ర్నషిప్ ప్రారంభమవుతుందని ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాం డంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటుశాతం పెరగడం శుభపరిణామం

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ శాసనసభ,పార్లమెంట్ 2024 ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు శాతం పెరగడం శుభపరిణామమని ఆ పార్టీ నాయకుడు వై.సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు.గురువారం కాంగ్రెస్ నాయ కులు హరినాథ్ నాయుడు,చలపతి,రెడ్డెప్ప రెడ్డి,రఘునాథ్ నాయక్ తదితరుల తో కలిసి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఏపీలో కూటమి సునామీ సృష్టించిన వేళ కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకున్న దానికంటే ఎక్కువ ఓట్లు రావడం పార్టీ బలోపేతానికి మంచి సంకేతమన్నారు.ఇక అన్న మయ్య జిల్లాలో మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి 6000 పైచిలుకు ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలవడం ఆనందం గా ఉందన్నారు. నియోజకవర్గంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలను ప్రజ లు గుర్తించారన్నారు. ఇక ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల నేతృత్వంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా తయారవుతుందన్నారు. రాహుల్ గాం ధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర కాంగ్రెస్ పార్టీకి సరికొత్త ఊపిరి పోసిందన్నా రు. దీంతో దేశవ్యాప్తంగా 232 పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని అధికారానికి దగ్గరగా వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు, ఎన్నికల్లో శ్రమించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు సిపిఎం నాయకులు వినతి

## మంచినీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్

బద్వేలు మేజర్‌న్యూస్: మంచినీటి సమస్య పరిష్కరించకపోతే ఆందోళన పోరాటాలు చేపడతామని సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గత పది రోజులు నుండి మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని మంచినీటి సమస్యను పరిష్కరించాలని లేకపోతే ఆందోళన పోరాటం చేపడుతామని సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని అన్నారు గురువారం పట్టణంలోనే పేద ప్రజలతో కలిసి ఈరోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మంచినీటి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని సుమిత్రనగర్ సుందరయ్య కాలనీ రిక్షా కాలనీ శివానగర్ పూసలవాడ మార్తమ్మ నగర్ నూర్ భాషా కాలనీ త్యాగరాజు కాలనీ శివరామకృష్ణ నగర్ చెన్నంపల్లె ఐలమ్మ కాలనీ జ్యోతి బస్ కాలనీ లలో గత పది రోజుల నుండి మున్సిపాలిటీ మంచినీటి వాటర్ రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు నీళ్లు లేక పొలాల్లోకి వెళ్లి మోటార్ల కింద నీళ్లు పట్టుకుని రావాలంటే చాలా కష్టంగా ఉందన్నారు గత పది రోజుల నుండి నీళ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. నీళ్లు లేనటువంటి కాలనీలలో కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా ప్రజలకు నీళ్లు అందించవలసిన బాధ్యత మర్చిపోవడం చాలా దారుణం అన్నారు ఇప్పటికైనా బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో బ్రహ్మ సాగర్ నీళ్లు రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ ఇబ్బందులను త్వరగా పరిష్కరించాలని లేనిపక్షంలో వార్డులో ఉన్నటువంటి పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున మంచినీళ్లు సమస్య పరిష్కరించే వరకు ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ బ్రహ్మ సాగర్‌లో బోర్లు చెడిపోవడం వలన వాస్తవంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అయితే ఆ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని సమస్య ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీళ్లు సరఫరా చేస్తామని సిపిఎం నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోక్షమ్మ, రామలక్ష్మమ్మ, కైరున్ బీ మస్తాన్బీ, గంగనపల్లి, నాగార్జున, ఎస్.కె మస్తాన్ షరీఫ్, పి.కొండయ్య, ఓబుల్ రెడ్డి. బాల గురవయ్య, జి.రమణ, యువరాజ్, నరసింహ సురేంద్ర, ఓబయ్య, ఫాతిమా, నాగమ్మ, రత్తమ్మ, చంద్రకళ, మాధవి, సుబ్బమ్మ ఫాతిమా, సుందరయ్య నగర్ పూసలవాడ ఐలమ్మ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.



# షాజహాన్ బాషాను సన్మానించిన ధనలక్ష్మి కొడవలి కరుణ శేఖర్



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యేగా అద్భుత విజయం సాధించిన షాజహాన్ బాషాను ధనలక్ష్మి షాపింగ్ మాల్ యజమాని కొడవలి కరుణ శేఖర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు అన్ని మంచి రోజులేనని, అభివృద్ధిలో వెనుకబడిన నియోజకవర్గానికి పూర్వవైభవం ఖాయమన్నారు. అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడు షాజహాన్ బాషా మరోమారు ఎమ్మెల్యేగా విజయం సాధించడం నియోజకవర్గం ప్రజల అదృష్టమన్నారు. రాష్ట్రంలో కూటమి సునామీ సృష్టించిందని,ఆ సునామీలో వైకాపా తుడిచిపెట్టుకుపోయిందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే దర్శనమన్నారు. నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలయికలో ఏపీ అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. ఇంతటి అద్వితీయమైన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్,రామచంద్ర,రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు గారూ! ఈసారైనా రాష్ట్రానికి న్యాయం చేయండి : తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రానికి ఈసారైన న్యాయం చేయాలని కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నూతనంగా గెలిచిన అందరూ శాసన, పార్లమెంటు సభ్యులకు శుభాకాంక్షలు, తెలిపారు. రాష్ట్ర విభజన సందర్భంగా 2014లో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్ర ప్రదేశ్‌కు అనేక వరాలు ప్రక టించిందన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా, రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, సెయిల్ ఆధ్వర్యంలో కడపజిల్లా ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం కొత్త ఓడరేవు, రాజధాని ఏర్పాటుకు నిధులు, పోలవరం ప్రాజెక్టు పూర్తి, విశాఖ, విజయవాడ మెట్రో, విశాఖ రైల్వేజోన్, పారిశ్రామిక కారిడర్, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్, 9,10 షెడ్యూల్ లోని సంస్థల ఏర్పాటు తదితర అంశాలు ఉన్నాయన్నారు. 2014-19 ఐదేళ్లు టిడిపి అధికారంలోకి ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి పూర్తి మెజారిటీ ఉన్న కారణంగా మోడీ ప్రభు త్వం పట్టించుకోని చేత విభజన హామీలు అమలు కాలేదన్నారు. ఈసారైన కేంద్రం నుంచి చట్టపరంగా విభజన అంశాలను సాధించాలని, లేక పోతే ప్రజా ఆగ్రహానికి టిడిపి గురి కావాల్సి వస్తుందని, జగన్ పార్టీకి పట్టిన పరిస్థితే వస్తుందని తులసిరెడ్డి హెచ్చరించారు.

# పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతున్న విద్యుత్ దీపాలు



పులివెందులటౌన్, మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డులో పగలు రాత్రి తేడా లేకుండా విద్యుత్ దీపాలు నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నాయి. ప్రజలు అధికారుల నిర్లక్ష్యాన్ని చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. నిరంతరం మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీలోని సిబ్బంది రింగ్ రోడ్డు చుట్టూ ఏదో ఒక పని మీద తిరుగుతూనే ఉన్నారని అయినా కూడా పట్టించుకోలేదని ప్రజలు పేర్కొంటున్నారు. గత రెండు వారాల క్రితం కదిరి రోడ్డు నుంచి కడప రింగురోడ్డు వరకు విద్యుత్ దీపాలు పనిచేయకుండా పోయాయని. అయితే వాటిని వెలిగేలా చేసిన అధికారులు నిరంతరాయంగా వెలుగుతూనే ఉండేలా ఉంచారని ప్రజలు అంటున్నారు. వారం రోజులుగా నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నాయని నిరంతరం విద్యుత్ దీపాలు వెలగడం వల్ల మున్సిపాలిటీకి కరెంటు బిల్లుల మోత ఎక్కువ అవుతుందని దానిని మళ్లీ ప్రజల పైన వేస్తారు కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా వృథాగా అయ్యే విద్యుత్ బిల్లులను ఎవరు కడతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పులివెందుల పట్టణంలో ఎన్నో వీధులలో విద్యుత్ దీపాలు వెలగకుండా ఉన్నాయని అలాంటి వాటిని వెలిగేలా చేసి పగలు రేయి తేడా లేకుండా వెలుగుతున్న ఇలాంటి విద్యుత్ దీపాల వల్ల కలిగే నష్టాన్ని అరికడితే మంచిది కదా అని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇలాంటి వాటిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రత్యేక హోదాను సాధించండి

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిలో మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేసి, ఈ సారైనా ప్రత్యేక హెూదా సాధించాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ విజ్ఞప్తి చేశారు. 2014వ సంవత్సరంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన తెలుగుదేశం, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా కూటమిలో ఉండి కూడా, ఆ సమయంలో ప్రత్యేక హెూదా సాధిస్తామని చెప్పి అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు సాధించలేక, ఎన్డీఏ కూటమి నుంచి విభేదించి, 2019లో అధికారం కోల్పోయారు. తిరిగి అదే సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి కూడా, కేంద్రం మెడలు వంచి హెూదా సాధిస్తామని చెప్పి, సాధించలేక చతికిల పడ్డాడు. ఇదే కాకుండా జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కారణంగా, రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. ఇప్పుడు ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఒక సువర్ణ అవకాశం ఇచ్చారు. అంతేకాకుండా కేంద్రంలో కూడా స్పష్టమైన మెజారిటీ భారతీయ జనతా పార్టీకి రాకపోవడంతో తెలుగుదేశం పార్టీ అవసరం చాలా ఉంది. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని, సొంత ప్రయోజనాల కోసం పోకుండా, రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మా ణం తదితర ప్రయోజనాలను సునాయాసంగా తీసుకునే అవకాశం, రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి, ఎన్డీఏలో భాగమైన జనసేనకు ఇవ్వడం వలన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన ప్రత్యేక హెూదా సాధించాలని, లేని పక్షంలో ఎన్డీఏ కూటమి నుంచి వైదొలగి, మేము ప్రత్యేక “ హోదా ఇస్తాం” అంటున్న కాంగ్రెస్ పార్టీతో జతకట్టి “ఇండియా” కూటమికి మద్దతు ఇచ్చి ప్రత్యేక హోదాను సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మొక్కులు తీర్చుకున్న రాముడు అభిమాని

## సాయిబాబా ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టిన నారాయణరెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్:రాయచోటి రూరల్ పరిధిలోని పెమ్మాడపల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణరెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా రాంప్రసాద్ రెడ్డి గెలుపొందితే సాయిబాబా ఆలయానికి రెండు ప్యాకెట్లు బియ్యం, 101 కొబ్బరికాయలను దేవుడికి సమర్పిస్తానని మొక్కుకున్నారు. అనంతరం రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో నారాయణరెడ్డి గురువారము ఉదయం సాయిబాబా ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటుగా సర్పంచ్ వాసు మాజీ సర్పంచ్ బసయ్య దేరంగుల వెంకటేశ్వర్లు పల్లపు నాగేంద్రబాబు కోటకొండ రవిశంకర్ సర్వేయర్ రవి బహుజన ప్రజా గళం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బవరం నాగేశ్వర మరియు పెమ్మాడపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాముడు అన్న అభిమానులు పాల్గొన్నారు.

# మదనపల్లె సర్వోజన భోధన ఆసుపత్రిలో ఆ ఉద్యోగుల్ని తొలగిస్తాం : ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి

ఒక్కో విధంగా రూ. లక్షల్లో డబ్బు తీసుకొని మదనపల్లె సర్వజన బోధనసుపత్రిలో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఆయన పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, ఆ ఉద్యోగులను తొలగిస్తా మని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే అస్పత్రిలో శానిటేషన్, రోగులకు అందిస్తున్న ఉచిత భోజనం అద్వానంగా ఉందని మండి పడ్డారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సూపరింటెండెంట్ ఎం. ఎస్ రాజు, ఆర్ఎంవో ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాభిన్నమైన ఆంధ్రప్రదేశ్ పరిపాలన చంద్రబాబు చక్కదిద్దాలి

ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : ప్రస్తుతం జరిగిన శాసన సభ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ, కూటమి అధిక స్థానాల్లో అఖండ మెజార్టీతో రాష్ట్రంలో విజయ దంక మోగించిందని ఆంధ్రప్రదేశ్లో రాక్షస ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రము చిన్నాభిన్నమైపోయిందని చక్కదిద్దాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టే చంద్రబాబు పైన ఉందని గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మండల స్థాయి టిడిపి నాయకులు తెలిపారు. ముందుగా వారు నూతనంగా గెలుపొంది ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిరంకుషత్వ రాక్షస పరిపాలనతో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయి దివాలా తీసిందన్నారు. 12 లక్షల కోట్లతో అప్పులో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. నిరంకుశత్వ ధోరణితో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో పరిపాలన చేశాడని ఇంతకంటే దుర్మార్గమైన చర్య ఇంకొకటి లేదన్నారు. వైసీపీ పరిపాలనలో రాష్ట్ర ప్రజలు పూర్తిగా విసిగిపోయారని అందువలననే శాసనసభ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో తెలుగుదేశం పార్టీని కూటమిని గెలిపించారనీ జగన్ రెడ్డిని సాగనంపారన్నారు. అత్యవసరమైన వైద్య రంగానికి నిధులు కేటాయించని దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్న తరుణంలో రాష్ట్రానికి చంద్ర బాబు నాయుడు పరిపాలన ఉండాలన్నారు. రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది ప్రజలు తెలుగుదేశం పార్టీని కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించి బ్రహ్మరథం పట్టి అహంకార పూరితమైన జగన్ ను వైసిపి పార్టీని సాగనంపడం జరిగిందన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 7 సీట్లను ఎన్డీఏ కూటమి కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిందని ఓటర్లు జగన్కు తగిన విధంగా బుద్ధి చెప్పారన్నారు. సంఘవిద్రోహ చర్యలను అడ్డుగోలుగా చేసుకుని జగన్ ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు అక్రమార్జన చేశారని రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని రాష్ట్ర వనరులను దోపిడీకి గురయ్యాయని ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ పతాకం రాష్ట్రంలో ఎగరడం చంద్రబాబు



నాయుడు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుని చిన్నాభిన్నమైన రాష్ట్ర పరిపాలనను సక్రమంగా పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రానికి అన్ని మంచి రోజులే ఉంటాయని బాబు పరిపాలనలో ప్రజలు సస్యశ్యామలంగా ఉండి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒంటిమిట్ట మండలంలో జరిగిన భూ అక్రమాలను ఇసుక మాఫియాలను ఇసుక రాంపులను ఏర్పాటు చేసుకొని నాయకులు కోట్ల రూపాయల సంపాదించుకున్న పేర్ల జాబితాను అందుకు సహకరించిన ప్రభుత్వ అధికారుల పేర్ల జాబితాను తెలుగుదేశం పార్టీ తరపునుంచి ప్రకటించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారన్నారు. న్యాయపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టిడిపి నాయకులు కొమర. వెంకట నరసయ్య, ఓబులేని. సుబ్బమ్మ డాక్టర్ శివకుమార్, గాదె .ఆదినారాయణ రావు, మోదుగుల నరసింహులు, మామిళ్ళ. శ్రీహరి, మామిళ్ళ. రామకృష్ణయ్య, పత్తి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధినేత సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తా...

## దాసరిపల్లి జయచంద్ర రెడ్డి





బి.కొత్తకోట, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గంలో బి.కొత్తకోట జ్యోతి చౌక్ లో గురువారం రాష్ట్రంలో టిడిపి కూటమి రికార్డు మెజారిటీతో గెలవడంతో టిడిపి తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా నాయకులు భయ భ్రాంతులతో, డబ్బు, మద్యం విచ్చలవిడిగా వెదజల్లి గెలిచారని అయితే ప్రజలు కూటమి వైపే ఉన్నారని తంబళ్లపల్లెలో నైతిక విజయం తనదేనని జయచంద్రారెడ్డి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రాష్ట్రంలో, కేంద్రంలో మన కూటమి ప్రభుత్వాలే వచ్చాయని తంబళ్లపల్లె వైకాపా నాయకుల భూ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపి వారు ఆక్రమించిన నిరుపేదల భూములను వారికే అప్పజెబుతామన్నారు. నియోజకవర్గంలో వైకాపా నాయకుల దౌర్జన్యాలు, అరాచకాలు ఇక సాగవని భవిష్యత్తులో మా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల పై ఈగవాలినా సహించేది లేదని హెచ్చరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ కూటమి తరపున నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వైకాపా నాయకులు చేసిన చట్ట వ్యతిరేక చర్యలు పై కొరడా జులిపించి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. మన అధినాయకుడు చంద్రబాబు నాయుడు సైతం తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని ఎన్నికలలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో తంబళ్లపల్లె నియోజకవర్గం లోని 6 మండలాలలో నాయకులు, కార్యకర్తలతో సమీక్షలు జరిపి ఓటమిపై సమీక్ష చేసుకొని భవిష్యత్తు కార్యాచరణ పై ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామిరెడ్డి, కుడుము శ్రీనివాసులు, లోకనాథ్ రెడ్డి, ఎమ్ డి ,మస్తాన్, గంజి మోహన్ , చింతల రామాంజనేయులు, చింతల కిరణ్, కుడుము శరత్ శిల్ప రాజా, బీరంగి ఆనంద్, బెల్దారి బాబు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్.

రామాపురం : కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ పరిధిలో కొండవాండ్లపల్లి రోడ్డు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. వివరాలు లోకి వెళ్తే అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ ద్వారా రాయచోటికి తరలిస్తూ ఉండగా ముందస్తు సమాచారంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రామాపురం పోలీసులు వెళ్లి ఇసుక ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకుని రామాపురం పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




# మున్సిపాలిటీలో అవకతవకలపై విచారణ చేపడతాం

## మాజీ కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్



రాయచోటి, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీలో చేసిన అవకతవకలను విచారణ చేపడతామని మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన చూసి ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించారన్నారు. మాజీ ఎమ్మెల్యే గడిగోట శ్రీకాంత్ రెడ్డి నాలుగు సార్లు రాయచోటికి ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు. అందుకే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందన్నారు.రాయచోటి అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాయచోటి మున్సిపాలిటీలో పన్నుల పేరుతో అధికంగా వసూలు చేశారన్నారు. మున్సిపాలిటీలో జరిగిన అక్రమాలపై విచారణ చేపడతామన్నారు. భూగర్భ డ్రైనేజీ పనులు కూడా 20 శాతం కూడా పనులు పూర్తిగా కాకుండా అంతా ఊరు బయట పనులు చేయడం బాధాకరమన్నారు. త్వరలో మున్సిపాలిటీలో జరిగిన అవినీతిని విచారణ చేపడతామని తెలిపారు. రాయచోటి చుట్టుపక్కల ఉన్న మైనార్టీలకు చెందిన భూములను శ్రీకాంత్ రెడ్డి, అతని అనుచరులు ఆక్రమించారన్నారు. ఆక్రమించుకొన్న భూములను ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి ద్వారా తిరిగి ఎవరికి చెందిన భూములను వారికి ఇప్పిస్తామన్నారు. ఆక్రమణలకు సహరించిన శ్రీకాంత్ రెడ్డి అతని అనుచరులను చట్టపరంగా శిక్షించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యులు ఆసిఫ్ ఉల్లా ఖాన్, టిడిపి నాయకులు వాహిద్ పాల్గొన్నారు.

# ఐటీఐలో ప్రవేశాలకు తుది గడువు జూన్ 10



కడప, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కాలేజ్‌ల్లో ప్రవేశానికి జూన్ 10వ తేదీ తుది గడువని కడప ప్రభుత్వ మైనార్టీ ఐటీఐ ప్రిన్సిపల్, కన్వీనర్ ఎం.జ్ఞాన కుమార్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను iti.ap.gov.in వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 10వ తరగతి పాస్/ ఫెయిల్ అయిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులన్నారు. అభ్యర్థులు తమకు సమీపంలో ఉన్న ఐటీఐల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు.


# ఉచిత ప్రవేశాలకు 73 మంది ఎంపిక




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు రెండో లాటరీ ద్వారా 73 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 12 (1) (సీ) కింద ఎంపికైన విద్యార్థులకు నేరుగా సమాచారం పంపించామని తెలిపారు. ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వారిని వెంటనే చేర్చుకోవాలని ఆదేశించారు

# ప్రొద్దుటూరు చేసిన పాపం ఏమిటి సార్.. !

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంలోనైనా మంత్రి పదవి లభిస్తుందా..







ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: ప్రొద్దుటూరు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలకు కడప కేంద్రం కంటే గొప్పగా విలసిల్లిన ప్రాంతం సిరిపురంగా ప్రొద్దుటూరుకు పేరుపోదింది. దసరా మహోత్సవాలు దేశంలోనే అత్యంత వైభవంగా జరుపుకునే రెండవ ప్రాంతంగా గుర్తించబడిన ప్రాంతం. ఇక్కడ అన్నీ ఉన్నాయి. కానీ మీలాంటి పెద్దల దయ లేదు అనడానికి మా ప్రాంతం చేసిన పాపం ఏమో ఇంతవరకు ప్రొద్దుటూరు నియోజకవర్గం మీ దృష్టికి రాలేకపోయింది. కడప జిల్లాలో కడప కేంద్రం కంటే కూడా అత్యంత గొప్పగా అభివృద్ధి చెందిన ప్రాంతం ఏది అంటే ప్రొద్దుటూరు అని చెప్తారు. కానీ ప్రొద్దుటూరుకి ఇంతవరకు ఒక్క మంత్రి పదవి లభించలేదు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం, మైదుకూరు, బద్వేలు ప్రాంతాలకు ప్రొద్దుటూరు కేంద్ర బిందువు కానీ నూతన జిల్లాల్లో ప్రొద్దుటూరు జిల్లాగా ఏర్పాటు కావాల్సి ఉంది కానీ కాలేదు. అలాగే ప్రొద్దుటూరుకు మంత్రి పదవి ఎప్పుడో రావాల్సింది రాలేదు. ఈ రెండింటికీ కారణం జగన్మోహన్ రెడ్డి అనబడే ఒక దుర్మార్గుడు. ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో తాను ఎంపీ కావాలని కోరుకున్నప్పుడు ప్రొద్దుటూరు నుంచి సీనియర్ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అందుకు విభేదించారు. వైఎస్ వివేకానంద రెడ్డిని ఎంపీగా ఉండేలా చూడాలని తన అభిప్రాయంగా తెలిపారు. దాంతో ఆగ్రహించిన జగన్మోహన్ రెడ్డి తాను చనిపోతానని ఆయన తల్లిని బెదిరించి ఎంపిగా పోటీ చేశారు. నాటి నుంచి కక్ష పెట్టుకుని ప్రొద్దుటూరు రావాల్సిన మంత్రి పదవిని సైతం రాకుండా చేశారు. అప్పుడు బ్లాక్ మెయిలింగ్ మొన్నటి వరకు అధికారం ఉందని చలాయించిన దృక్పథం అనేకానేక కేసుల్లో ఉన్న నిందితుడి కారణంగా ప్రొద్దుటూరు ప్రతిభ మరుగున పడుతోంది. అందుకని తమ దృష్టికి తెస్తున్నాం. ప్రొద్దుటూరు నియోజకవర్గం స్వాతంత్ర్యానంతరం శాసనసభ్యులుగా తొలుత కందుల బాల నారాయణరెడ్డి ఉన్నారు. అప్పట్లో మూడు సంవత్సరాలు మాత్రమే శాసనసభ్యులకు కాల పరిమితి ఉండేది. అప్పట్లో మిడిల్ టర్మ్లో ఆయన మరణించడంతో చంద్ర ఒబుల రెడ్డి ఇండిపెండెంట్గా పోటీ చేసి విజయం సాధించారు. ఆయన తర్వాత ఎర్రమునిరెడ్డి ఇండిపెండెంట్గా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరఫున రామసుబ్బారెడ్డి పోటీ చేసి విజయం సాధించారు.అనంతరం రెండవసారి చంద్ర ఓబులా రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు.ఆ తర్వాత కొప్పరపు సుబ్బారావు శాసనసభ్యులుగా విజయం సాధించారు. ఆ తర్వాత కాలం నుంచి ప్రొద్దుటూరులో ఒక రాక్షస రాజ్యం ఏలింది దాని పేరే ఎంవి రమణారెడ్డి శాసనసభ్యులు ప్రొద్దుటూరు. ఆయన కాలమంతా కిరాయి హంతకులు,దోపిడీలు, హత్యలు,రౌడీ మాముళ్ళు, బెదిరింపులు ఇలా ఒక రాక్షస ముఠా తయారై ప్రొద్దుటూరు ను అనుక్షణం, క్షణక్షణం భయంగా బతికేలా చేసింది.ఆ సమయంలో రాజకీయాల్లోకి వచ్చిన ఒక రైతు బిడ్డ... ప్రభుత్వ రెడ్డి పని చేసే వ్యక్తి నంద్యాల వరదరాజుల రెడ్డి. రమణారెడ్డి దౌర్జన్యాల ముందు బెదరక అదరక నిలబడిన వ్యక్తి. రాజకీయ రంగప్రవేశమే చిత్రంగా జరిగింది ఉద్యోగం చేసుకుంటూ ఉండి ఈ అమానుష చర్యలను చూసి భరించలేక రాజకీయాల్లోకి వచ్చాడు. 1983 నుంచి 85 వరకు రమణారెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి చేసిన అకృత్యాలను భరించలేక అడుగుపెట్టడం ఆలస్యం 1985, 89, 94,99,2004 ఇలా వరుసగా ఐదుసార్లు శాసనసభ్యులుగా నిలిచారు... గెలిచారు. తర్వాతి పరిణామాలలో ఆయన దగ్గర శిష్యరికం చేసే లింగారెడ్డి అనే వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం ఆయన కూడా గెలవడం జరిగింది. ఆ తర్వాత కాలంలో వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రెండుసార్లు గెలవడం జరిగింది. ఇప్పుడు 2024 ఎన్నికల్లో మళ్లీ వరదరా రాజుల రెడ్డి నిలవడం గెలవడం జరిగింది. అయితే మా నియోజకవర్గానికి ఎందుకు మంత్రి పదవి కేటాయించరు. కడప జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి దివంగత శివారెడ్డికి రెండు సార్లు మంత్రి పదవి ఇచ్చారు. ఆయన అన్న కుమారుడు రామసుబ్బారెడ్డి కి రెండుసార్లు మంత్రి పదవి ఇచ్చారు. దేవగుడి ఆదినారాయణ రెడ్డికి ఓసారి మంత్రి పదవి ఇచ్చారు.ఇవన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఇచ్చారు. కమలాపురం నియోజకవర్గంలో ఎర్రగుంట్ల కూడా కలిసి ఉన్నప్పుడు ఎం.వి. మైసూరారెడ్డికి హెూం మంత్రిగా కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించింది. కడప నుంచి ఖలీల్ భాషా, అంజాద్ భాష మంత్రులుగా పనిచేశారు. బద్వేల్ నుంచి బిజివేముల వీరారెడ్డి రెండుసార్లు మంత్రిగా పనిచేశారు.మైదుకూరు నుంచి డి . యల్.రవీంద్రారెడ్డి రెండు సార్లు మంత్రిగా పని చేశారు. పులివెందుల నుంచి బసిరెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి మంత్రులుగా ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ కడప జిల్లాలో అత్యంత గొప్ప స్థానం కలిగిన ప్రొద్దుటూరు మాత్రం ఇంతవరకు మంత్రి పదవికి నోచుకోలేదు. ప్రొద్దుటూరు ప్రజలు ప్రొద్దుటూరు భూమి చేసిన పాపాలు ఏమిటి..? ఇప్పుడు ముఖ్యమంత్రిగా కాబోయే తమరు మహా మేధావులు... మీకు సమస్త సమాచారం అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ప్రొద్దుటూరు శాసనసభ్యులు గా ఎన్నికైన నంద్యాల వరదరాజుల రెడ్డి గతంలో ఐదు సార్లు శాసనసభ్యులుగా పని చేశారు ప్రస్తుతం 82 ఏళ్ల వయసులో కూడా ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడుతున్నారు. వై నాట్ ప్రొద్దుటూరు మినిస్ట్రీ అన్నది తమరు ఆలోచించి... ప్రొద్దుటూరు నియోజకవర్గానికి మంత్రి పదవి కేటాయిస్తే జిల్లా అంత అభివృద్ధి చెందుతుంది. అందుకు కారణం జిల్లాకు కేంద్ర బిందువు ప్రొద్దుటూరు. వాస్తవానికి ప్రొద్దుటూరును నూతన జిల్లాగా ఏర్పాటు చేయాల్సింది. కానీ జగన్ మోహన్ రెడ్డి ఉన్న కక్షపూరిత ద్వేషం కారణంగా ప్రొద్దుటూరును నిలువునా ముంచారు. ఇది వాస్తవం. ఆంధ్రప్రదేశ్కు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా ప్రాంతానికి మంత్రి పదవిని కేటాయించాలని కోరుతూ తమ వీరాభిమానులమైన ప్రొద్దుటూరు ప్రాంత వాసుల విజ్ఞప్తి..

# ప్రభుత్వ ఆశయాలను నీరు కారుస్తున్న రెవిన్యూ యంత్రాంగం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఇంటింటికి రేషన్ బియ్యం అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బంది కలిగించకూడదు అని ఆలోచన చేస్తుంటే చిట్వేలి రెవెన్యూ యంత్రాంగం అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. దాదాపు 6 నెలల నుంచి ఎం.డి.యు వాహనాలు పని చేయక ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం అనుంపల్లి ,రాజుగుంట, చెర్లో పల్లి, మైలపల్లి ,దేవచుపల్లి, మాలే మార్పురంఇలా అనేక గ్రామాలలో ప్రజలు రేషన్ షాపులు దగ్గరికి వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవలసిన పరిస్థితి అక్కడ కూడా వెళ్లిన ప్రజలకి దాదాపు నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు పడుతుందని ఎండియూ వాహనదారులు క్రమ పద్ధతిలో క్లస్టర్ వైజ్ ఇవ్వవల సిన సమాచారం ఇవ్వకుండా రేషన్ షాపులు దగ్గర బియ్యం ఇవ్వడం ద్వారా ప్రజల బాధలు వర్ణాతితంగా ఉన్నాయి. ఎండియు వాహనదారుల పనితీరుపై కూడా తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. చిట్వేలి మండలంలో ఎక్కువ భాగం ఎం.డి.యు వాహనదారులు ఇంటింటికి వెళ్లడం లేదని కేవలం గ్రామా లలో కూడా ఏదో ఒక ప్రాంతంలో వాహనాన్ని నిలిపి ఆ చుట్టుపక్కల ప్రాంతాల వారిని పిలిచి బియ్యం ఇస్తున్నారని ఇది ప్రభుత్వ ఆశయానికి పూర్తిగా విరుద్ధ మని దీనిపైన మండల ఉన్నత అధికారులు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారిం చి తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని ముక్త కంఠం తో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రేషన్ షాపుల్లో అయితే ఎండియు వాహన దారులు ప్రమేయం లేకుండా ప్రత్యక్షంగా రేషన్ షాపు డీలర్లు కేవలం ఒకేరోజు బియ్యం ఇస్తూ గంటలు తరబడి అక్కడ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వీఆర్వోలు గ్రామాలలోని సచివాలయా లలో విధులు నిర్వహించవలసిన బాధ్యత వారి పైన ఉంది కానీ చిట్వేలిలో వీఆర్వోలకు ప్రత్యేక కార్యాలయం ఉండడం ఆ కార్యాలయాల్లోని ఎక్కువ భాగం ఉండడంతో గ్రామాలలోని ప్రజలు మండలాలకు రావలసిన అవసరం వస్తు న్నది. కావున విఆర్వోలు సచివాలయంలో పూర్తిస్థాయి విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారుసంబంధిత అధికారిని వివరణ అడగగా చిట్వేలి మండలానికి కొత్తగా రావడం జరిగిందని తన దృష్టికి సమస్య వచ్చిందని తక్షణమే మండల, జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలియజేశారు.

# కమలాపురంలో స్వైర విహారం చేస్తున్న కుక్కలు - పందులు

## - ఏదైనా జరిగేంత వరకూ స్పందించని అధికారులు





కమలాపురం, మేజర్న్యూస్ : కమలాపురం పట్టణంలో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నా అధికారులు పట్టిం చుకోకపోవడంతో ప్రజలు భయాందో ళనకు గురికావడమే కాకుండా హైదరాబాద్ అంబర్పేట సంఘటనలు చోటుచేసుకున్నాక స్పందిస్తారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఒక ప్రక్క కుక్కల దాడులు, మరోప్రక్క విపరీతంగా పందుల పెంపకం పెరుగుతున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకుంటుంటే కమలాపురంలో మాత్రం ఎటువంటి చర్యలకు ఉపక్రమించ డంలేదనే విమర్శలకు తావిస్తోంది.కుక్కలు , పందులు వలన ఏదైనా ప్రమాదం జరిగేంత వరకూ అధికారులు స్పందించని తీరును ఎండగడుతున్నారు. ఈ మద్య గత కొద్ది నెలల కాలంలో వరుసగా కుక్కలు పిల్లలపైనే కాకుండా పెద్దలపైన కూడా తిరగబడి దాడి చేసే పరిస్థితి ఏర్పడింది.చిన్న పిల్లలు రోడ్డు మీదికి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. వేసవి సెలవుల్లో పిల్లలు ఇంటి ముందు ఆడుకుంటున్నా కూడా కుక్కలు, పందులు పిల్లలపైకి వస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడూ పిల్లలు ఇంటిలో ఉండరు కదా, అలా బయటికి వెళ్ళాలంటే వెంట తల్లిదండ్రులు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది. పక్కింట్లోకి పిల్లలు వెళ్ళాలన్నా ఇబ్బందిగా మారింది. ఏదైనా తినుబండారాలు తీసుకెళుతుంటుంటే పిల్లలపై దాడి చేసే ' పరిస్థితి ఏర్పడింది. హైదరాబాదు అంబర్పేట సంఘటనలు ఎక్కడ చోటుచేసుకుంటాయో అని ఇంటి బయట కూడా పిల్లలను ఆడపించకుండా తల్లిదండ్రులు కాపలా కాస్తున్నారు. ఇదిలా ఉంటే కమలాపురంలో కుక్కలు, పందులు, కోతుల సంచారం ఎక్కువగా ఉందని విపరీతంగా కుక్కలు ఉన్నప్పటికీ ఎప్పుడు ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందోనని భయపడుతున్నారు.